**---> B.TECH  Ist  Year Inaugural Programme was held on  07 th August 2019 at College Premises.**









LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING
(Autonomous)
Hearty
Welcome to


Hearty



# ఎల్బీఆర్సీఈలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

మైలవరం, ఆగస్టు 7 (ప్రభ న్యూస్) : సాంకేతిక విద్యనభ్యసించే విద్యార్థులు మంచి పునాదితో వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి కోరారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఇంజనీర్లుగా ఎదగాలంటే క్రమ శిక్షణతో మెలగాలని కోరారు. అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలంటే కష్టపడి చదివి మెరిట్ మార్కులు వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేసి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల కోసం యాజమాన్యం కళాశాలలో సకల సౌకర్యాలు కల్పించిందని వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఇంజనీర్లుగా స్థిరపడాలని కోరారు. ప్రసిడెంట్ జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలింగ్ సందర్భంగా విద్యార్థులు వారు కోరుకున్న కోర్సుల్లో సీట్లు దొరకక ఇతర కోర్సుల్లో చేరామనే విషయాన్ని మర్చిపోయి చేరిన కోర్సుల్లో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎంతో మంది పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఇంజనీర్లు కూడా వారు చదువుకున్న కోర్సుల్లో కాకుండా ఇతర రంగాల్లో రాణించిన సంఘటనలు ఉదహరించారు. ప్రిన్సిపాల్ డా. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో చేరిన నాటి నుండి సత్ప్రవర్తన కలిగి సీనియర్లు జూనియర్లు



మాట్లాడుతున్న ఎల్బీఆర్సీఈ వైస్ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

తారతమ్యం లేకుండా సోదర భావం కలిగి వుండాలని సూచించారు. విద్యార్థులు చదువు ఒక్కటే కాకుండా ప్రయోగాలపై దృష్టి సారించాలని కోరారు. యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్, నూరుశాతం హాజరు, డిజిటల్ లైబ్రరీని సక్రమంగా వినియోగించుకున్న విద్యార్థులకు ప్రోత్సాహకం క్రింద రూ. 10వేలు ఒక్కక్కరికి అందజేస్తుందని, క్రొత్తగా చేరిన వారు కూడా ఆ దిశగా కృషి చేయాలని కోరారు. కళాశాలలో ర్యాగింగ్ సంఘటనలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా జరగలేదని, ఇకముందు కూడా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, తల్లిదండ్రులు ఈ విషయంపై నిశ్చింతగా వుండాలని, అంతేకాకుండా విద్యార్థుల చదువుపై రెండు మాసాలకొకసారైనా కళాశాలకు వచ్చి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

అనంతరం మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులకు రూ. 10వేలు, రూ. 3వేలు నగదు బహుమతులను వైస్ ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె తిమ్మారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ ఎస్ కాశిరెడ్డి, వివిధ విభాగాధిపతులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Wed, 07 August 2019
https://epaper.prabhanews.com/c/42268860